Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 5 మార్చి, 2025




## గాయని కల్పన ఆత్మహత్యాయత్నం

### నిద్రమాత్రలు మింగి అపస్మారక స్థితిలోకి.. విషమంగా ఆరోగ్య పరిస్థితి



ప్రముఖ గాయని కల్పన నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. కల్పన నిజాంపేట రోడ్డులోని వర్టెక్స్ ప్రివిలేజ్ విల్లాస్‌లో నివాసం ఉంటుంది. గత రెండు రోజులుగా ఇంటి తలుపు తీయకపోవటంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసు లు వచ్చి తలుపును తెరిచి లోనికి వెళ్లి చూడ గా అప్పటికే కల్పన అపస్మారక స్థితిలో ఉన్న ది. హుటాహుటిన స్థానికుల సహాయంతో పోలీసులు నిజాంపేట రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఫలితాలు ఆధిక్యంలో అంజిరెడ్డి



అంజిరెడ్డి



నరేందర్‌రెడ్డి

### ఆరు రౌండ్లలో 6,931 ఓట్ల ఆధిక్యంలో అంజిరెడ్డి..

### కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గట్టి పోటీ

### 31,481 ఓట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్న బీఎస్పీ అభ్యర్థి హరికృష్ణ

### కరీంనగర్ స్థానంలో కొనసాగుతున్న హెూరాహెూరీ

### మొదటి ప్రాధాన్య ఓట్లలో ఫలితం తేలేది కష్టమే!

### తప్పనిసరి కానున్న రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు

**కరీంనగర్, మార్చి 4:** కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కూడా ముందంజలో కొనసాగుతోంది. మంగళవారం రాత్రి 12 గంటల వరకు ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. అయితే వరుసగా ఐదు రౌండ్లలో ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6వ, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఇక ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించినట్లు తెలుస్తోంది. ఇంకా నాలుగు రౌండ్లు లెక్కించాల్సి ఉంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఈ నెల 3న ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా.. ఆ రోజంతా చెల్లని ఓట్లను విభజించి కట్టలు కట్టడానికే సరిపోయింది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు అసలు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి మొత్తం 2,52,100 ఓట్లు పోల్ కాగా.. వాటిలో 28,000 ఓట్లు చెల్లుబాటు కానివిగా నిర్ధారించారు. మిగిలిన 2,24,100 ఓట్లను ఒక్కో రౌండ్‌లో 21,000 చొప్పున లెక్కిస్తున్నారు. ఇప్పటివరకు పూర్తయిన ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 45,401 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 38,470 ఓట్లు లభించాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 31,481 ఓట్లు వచ్చాయి. కాగా, మరికొందరు - మిగతా 2వ పేజీలో

*తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పీకర్ కోణంలో తగినంత సమయమంటే ఇంకెంత అంటూ మరోసారి నిలదీసింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, రాష్ట ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం సహా ప్రతివాదులు అందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22వ తేదీలోపు సమాధానం చెప్పాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరారని, వారిపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ జనవరి 15న సుప్రీంకోర్టులో మూడు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ మూడింటినీ కలిపి మంగళవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌మసీహల ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామా శేషాద్రినాయుడు, న్యాయవాది మోహిత్ రావు, స్పీకర్ కార్యాలయం తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, ముకుల్ రోహత్గీ హాజరయ్యారు. - న్యూఢిల్లీ, మార్చి 4*



# ఇంకా ఎంత సమయం కావాలి?

### అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీం నోటీసులు.. కార్యదర్శి, రాష్ట్రప్రభుత్వానికి కూడా..

### 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' వైఖరి వద్దని హితవు.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యల్లేవో..?

#### వివరణ ఇవ్వండి..

#### 25కు విచారణ వాయిదా

#### ఏడాదవుతున్నా చర్యల్లేవు..

తొలుత ఆర్యమ సుందరం వాదనలు వినిపిస్తూ.. "గత ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో తొలిసారి ఎమ్మెల్యేల ఫిరాయింపులపై కోర్టును ఆశ్రయించాం. ఆ తర్వాత జూన్‌లో రిట్ పిటిషన్ వేశాం. సుమారుగా ఏడాది కావస్తోంది. నేటికీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ బీఫాంపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. మరో ఎమ్మెల్యే ఏకంగా కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేశారు. మిగతా వాళ్లు ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఇది పార్టీ ఫిరాయింపు కాకపోతే మరేమిటి? దీనిపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాం. సింగిల్ బెంచ్ విచారించింది. తగిన సమయం అంటే ఎంతో ఖరారు చేయాలని ఆదేశించింది. దీనికి నాలుగు వారాల సమయం ఇచ్చింది. హైకోర్టు నిర్ణయంపై స్పీకర్ కార్యాలయం అప్పీల్‌కు వెళ్లగా, సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ పక్కన పెట్టింది. కానీ, నేటికీ తగిన సమయం అంటే ఎంతో చెప్పలేదు. స్పీకర్ 'తగిన సమయం'పై సుభాష్ దేశాయ్, కేశం మేఘాచంద్, రాజేంద్ర సింగ్ రాణా కేసుల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నాయి. ఆ తీర్పుల ఆధారంగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చు" అని తెలిపారు.

#### అలాంటి నిబంధన ఏమీ లేదు..

అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఫిరాయింపులపై గత ఏడాది జూలై మొదటి వారంలో స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, అదే నెల 9 నాటికే కోర్టులో పిటిషన్ కూడా వేశారని చెప్పారు. ఫిర్యాదుకు, పిటిషన్‌కు మధ్య నిర్దిష్ట గడువు ఉండాలని నారిమన్ తీర్పు ఉందని గుర్తుచేశారు. "ఫిర్యాదులు అందగానే స్పీకర్ స్పందించారు. ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. వారి సమాధానం రాగానే నిర్ణయం తీసుకుంటారు. నిర్దిష్ట సమయంలోనే నిర్ణయం తీసుకోవాలన్న నిబంధనేమీలేదు. స్పీకర్ అనేది రాజ్యాంగ బద్ధంగా అత్య ంత ఉన్నత పదవి. అలాంటి స్పీకర్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసే అవకాశం లేదు"అని సింఘ్వీ వాదనలు వినిపించారు.ది.

#### ఏళ్ల తరబడి సాగదీస్తారా?

సింఘ్వీ వాదనలపై జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్రం గా స్పందించారు. "మీ (స్పీకర్) దృష్టిలో తగినంత సమయం అంటే ఎంత? ఇలా ఏళ్ల తరబడి వాయిదాలు వేస్తూ ఉంటారా? ఐదేళ్లు పూర్తయ్యే వరకూ వాయిదాలతో కాలం వెళ్లదీస్తారా? సమయం విషయంలో న్యాయస్థానం కలగజేసుకోవాలా? వద్దా? నిర్దిష్ట సమయాన్ని నిర్ణయించాల్సిన అవసరం ఉందా? లేదా? చట్టసభల గడువు ముగిసే వరకూ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తామంటే ఎలా? ఆపరేషన్ సక్సెస్.. పేషంట్ డెడ్ అన్నట్టు వ్యవహరిస్తామంటే సరికాదు" అని జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన సింఘ్వీ, రోహత్గీ.. - మిగతా 2వ పేజీలో

# మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు

### మహిళా దినోత్సవం సందర్భంగా తీపికబురు

### 600 బస్సులు కేటాయించనున్న రాష్ట్రప్రభుత్వం

### తొలివిడతలో 150 బస్సులు.. రెండో విడతలో మిగతా 450

### 8న 50 బస్సులను ప్రారంభించనున్న సీఎం రేవంత్




**హైదరాబాద్, మార్చి 4:** మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఇప్పటికే 'మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్రప్రభుత్వం వారి ఆర్థిక స్వావలంబన కోసం మరో నిర్ణయం తీసుకున్నది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా మండల సమాఖ్యలకు తీపికబురు అందించింది. సర్కార్ 600 బస్సులను మహిళా సమాఖ్యలకు కేటాయించి, తద్వారా వారికి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేయనున్నది. దీనికి సంబంధించిన జీవోను మంగళ వారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ విడుదల చేసింది. మహిళా సమా ఖ్యలకు బస్సులు కేటాయించడం దేశంలోనే ఇది మొదటిసారి కావడం విశేషం. ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, - మిగతా 2వ పేజీలో

# బకాయిలివ్వండి

### కేంద్ర పౌరసరఫరాలశాఖ నుంచి రావాల్సినవి రూ.1,891 కోట్లు

### 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అనుమతులివ్వండి

### సీఎంఆర్ అప్పగింత గడువును 4 నెలలకు పెంచండి

### తద్వారా బియ్యం సరఫరాలో ఇబ్బందులు తలెత్తవు..

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ వినతి

*రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళా సంఘాలను భాగస్వాములను చేయాలనుకుంటున్నది. అందు కు ఎక్కువ మొత్తంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అనుమతులిస్తే బాగుంటుంది.*



**హైదరాబాద్, మార్చి 4:** కేంద్ర పౌరసరఫరాలశాఖ నుంచి తెలంగాణకు రూ.1,891 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని, వాటిని వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఆహార, పౌర సరఫరాలశాఖ, పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రి ప్రహ్లాద్ జోషిని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు 2014- -15 వానకాలంలో తెలంగాణ ప్రభుత్వం అప్పగించిన బియ్యానికి సంబంధించిన రూ. 1,468.94 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని గతంలో రాష్ట్రప్రభుత్వమే భరించిందని వివరించారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరిం చుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లు, 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫ్ఎస్ఎ) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కస్టమ్ మిల్లింగ్ - 2వ పేజీలో

# బీజేపీ అంటేనే అమ్మకం!

### ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కుగా అమ్మేందుకు కుట్ర

### మోదీ తలుచుకుంటే ఫ్యాక్టరీ తెరుచుకోదా?

### ఎన్నికల్లో ఓట్లు దండుకుని ఇప్పుడేమో వంచన

### వెనక్కితీసుకోకపోతే కార్మికులతో కలిసి పోరాటం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 4:** ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం సిద్ధం కావడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమేనని విమర్శించారు. "బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం" అని కేటీఆర్ ఆరోపించారు. ఆదిలాబాద్ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
బుధవారం, 5 మార్చి, 2025

# బకాయిలివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

రైస్ (సీఎంఆర్) గడువును నెల రోజుల నుంచి నాలుగు నెలలకు పెంచాలని కోరారు. తద్వారా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రికి తెలియజేశారు. తెలంగాణకు ప్రధానమంత్రి కుసుమ్ యోజన కింద గతంలో అనుమతులిచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అనుమ తులను పునరుద్ధరించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రం తొలుత 4 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి అనుమతులిచ్చి, తర్వాత ఆ మొత్తాన్ని వెయ్యి మెగావాట్లకు కుదించిందన్నారు. రాష్ట్రప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళా సంఘాలను భాగస్వాములను చేయాలనుకుంటున్నదని, అందుకు ఎక్కువ మొత్తంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అనుమతులిస్తే బాగుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి వెంట సీఎం కార్యాలయ కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

# బీజేపీ అంటేనే అమ్మకం!


(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు ఆయువు పట్టులాంటి సీసీఐని తిరిగి ప్రారంభించకుండా ఆ సంస్థ ఆస్తులను వేలం వేసేం దుకు సిద్ధమవడం మోదీ ప్రభుత్వ కుటిలత్వానికి పరాకాష్ట అని కేటీఆర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోదీ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. సీసీఐకి చెందిన ఎంతో విలువైన యంత్రపరికరాలను పాత ఇను ప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో అమ్మడానికి టెండ ర్లు పిలవడం బీజేపీ ప్రభుత్వ దగుల్బాజీతనానికి నిదర్శనమన్నారు. సీసీఐను తిరిగి ప్రారంభిస్తే ఆదిలాబాద్‌లోని వేలాదిమంది యువతకు ఉపాధి దొరుకుతుందన్న ఉద్దేశంతో ప్రధానితో పలుమార్లు ఈ విషయంపై నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చలు జరిపారన్నారు. అంతేగాక తానే స్వయంగా కేంద్రమంత్రులైన నిర్మలా సీతారామన్, మహేంద్రనాథ్ పాండే, పీయూశ్ గోయల్‌ను పలుమార్లు కలవడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాశానని కేటీఆర్ గుర్తుచేశారు. పబ్లిక్ –ప్రైవేట్ భాగస్వామ్యం లేదా జాయింట్ వెంచర్ రూపం లో సీసీఐ యూనిట్‌ను తిరిగి తెరిచే విషయా న్ని పరిశీలిస్తామని 2016లో అప్పటి కేంద్ర భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి అనంత్ ప్రకటించారని చెప్పారు. కాని కేంద్రమంత్రి మాటలు నీటి మీది రాతలుగానే మిగిలాయని విమర్శించారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లును తమ ప్రభుత్వమే తిరిగి ప్రారంభించిందన్న కేటీఆర్, కేంద్రం తలుచుకుంటే సీసీఐ కూడా పునఃప్రారంభం అయ్యేదన్నారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకునే వరకు కా ర్మికులతో కలిసి ఉద్యమిస్తామని, సంస్థ పరిరక్షణ కోసం పోరాడతామన్నారు.

# భూముల అమ్మకానికి సర్కార్ పన్నాగం

## అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన రేవంత్, పొంగులేటి

## తిరోగమన బాటలో తెలంగాణ: హరీశ్ రావు



**హైదరాబాద్, మార్చి 4:** ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ.వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని మంగళవారం ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు.

# ప్రతిష్ఠాత్మకంగా మేడారం జాతర

## గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రణాళికలు

### రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై దృష్టి.. ప్రణాళికలపై అధికారులకు ఆదేశాలు

### ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సురేఖ, జూపల్లి



**హైదరాబాద్, మార్చి 4:** సమ్మక్క–సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండ సురేఖ, జూపల్లి కృష్ణారావు దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సచివాలయంలో మంగళవారం దేవాదాయ, అటవీ, పర్యావరణ, పర్యాటక, ఎక్సైజ్ శాఖల సమావేశం జరిగింది. రూ. వందల కోట్లతో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు రచించాలని వెల్లడించారు. అందుకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాలన్నారు. అలాగే రాష్ట్రంలోని టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో పర్యాటకం ఊపందుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్కుల ఏర్పాటు, టైగర్ రిజర్వ్ ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆయా శాఖలకు ఆదాయం సమకూరుతుందని అభిప్రాయపడ్డారు. పురాతన దేవాలయాల పునరుద్ధరణ పనులను ఆర్కియాలజీ డిపార్టెంట్ చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనపై మంత్రులతో డిప్యూటీ సీఎం చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌తో పాటు పరిసరాల్లోని 59 అర్బన్ పార్కులను అభివృద్ధి చేసి వాటి ద్వారా ఆదాయం సమకూరే మార్గాలను అన్వేషించాలని సంబంధిత మంత్రులు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపు సెట్ల వినియోగం వంటి కార్యక్రమాలపై చర్చించేందుకు అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కంపా పనులను పెద్ద ఎత్తున చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెక్ డ్యామ్‌లు నిర్మాణ పనులను చేపట్టాలని భట్టి సూచించారు.

# ఎమ్మెల్సీ ఫలితాలు ఆధిక్యంలో అంజిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఇతరులు, స్వతంత్రులు స్వల్ప ఓట్లతోనే కొనసాగుతున్నారు. ముగ్గురు అభ్యర్థుల మధ్య హోరాహోరీ కొనసాగుతుండడంతో మొదటి ప్రా?ధాన్య ఓట్లలో ఎవరూ కోటా ఓట్లను సాధించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తప్పనిసరి అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**కాంగ్రెస్ ధీమాతో ఉన్నా..**

కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో విజయం తనదేనని కాంగ్రెస్ మొదటి నుంచి ధీమాతో ఉంది. కానీ, కాంగ్రెస్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి వరుసగా ఐదు రౌండ్లలో ఆధిక్యం సాధించారు. కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఊహించలేదు. బీసీ వాదం బలంగా వీచినా తానే మొదటి స్థానంలో నిలుస్తానని భావించిన కాంగ్రెస్ అభ్యర్థి.. ఐదు రౌండ్లలోనూ రెండో స్థానానికే పరిమితం కావలసి వచ్చింది. రెండో ప్రాధాన్య ఓట్లు ఎక్కువగా లభించాయని ప్రచారం జరిగిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు ఆ ఓట్లు పెద్దగా లాభించే పరిస్థితి లేకుండా పోయింది. మెజారిటీ ఓట్లు మొదటి ముగ్గురు అభ్యర్థులకే లభిస్తున్న నేపథ్యంలో ఆయనకు రెండో ప్రాధాన్యఓట్లు గెలుపునకు అవసరమైన మేరకు రాకపోవచ్చని, ఆయనకు అనుకూలంగా వచ్చిన రెండో ప్రా?ధాన్యఓట్లు మొదటి ఇద్దరు అభ్యర్థుల వద్దే ఉండడంతో అవి నిరుపయోగమే అవుతాయని భావిస్తున్నారు. ఇక్కడ చెల్లని ఓట్ల వ్యవహారం పెద్ద ప్రహసనంలా మారింది. సాధారణంగా పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను గుర్తించి వాటిని తొలగించిన తర్వాత చెల్లిన ఓట్ల ఆధారంగా కోటా ఓటు నిర్ధారిస్తారు. అయితే ఈ నియోజకవర్గంలో చెల్లని ఓట్లను గుర్తించడానికి ఒక రోజంతా సమయం తీసుకున్నా కోటా ఓటును అధికారికంగా ప్రకటించలేకపోయారు. చెల్లని ఓట్ల విషయంలో అభ్యంతరాలు రావడంతో మంగళవారం వాటిని మళ్లీ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు కొన్ని ఓట్ల విషయంలో అభ్యంతరం తెలిపితే వాటిని తిరిగి పరిశీలిస్తున్నారని సమాచారం. దీనితో మొదటి



ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు కోటా ఓటు ఎంతో ప్రకటించే అవకాశం లేదని తెలుస్తోంది.

## బీసీ నేతలకు నిరాశ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశాభంగం

### నేతల్లో ఐక్యత కొరవడినందునే!

**వరంగల్/నల్లగొండ, మార్చి 4:** బీసీ వాదం బలంగా వినిపించారు. బీసీ సంఘాల నేతలూ అంతా ఒక్కతాటిపైకి వచ్చినట్లు కనిపించారు. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు సహా, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కూడా బీసీ అభ్యర్థులనే గెలిపించాలని పిలుపునిచ్చారు. కానీ, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు మాత్రం అందుకు విరుద్ధంగా వచ్చాయి. ప్రత్యేకించి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించిన వరంగల్–ఖమ్మం–నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో బీసీ వాదంతో బరిలో నిలిచిన అభ్యర్థులు 4వ, 6వ స్థానాలకు పరిమితం కావటం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 20వేల వరకు బీసీ ఓటర్లున్నారని నేతలు ప్రకటించినా.. బీసీ అభ్యర్థులకు మాత్రం ఆ ఓట్లు రాలేదు. బీసీ నినాదం, వాదంతో బరిలో దిగిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు 3,992 ఓట్లు రాగా ఆయన నాలుగో స్థానంలో నిలిచారు. కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ 2,141 ఓట్లతో ఆరో స్థానానికి పరిమితమయ్యారు. ఇందుకు కారణం.. కీలకమైన బీసీ నేతలు తలోదారిలో వెళ్లడమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీసీలు ఐక్యంగా ఒకే అభ్యర్థిని బరిలో దించి, నేతలంతా ఐక్యతగా ప్రచారం చేస్తే ఫలితం మరోలా ఉండేదని అంటున్నారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి కొమురయ్యకు బీసీ నేతలు మద్దతు ప్రకటించినా.. ఆ గెలుపు కమలం పార్టీ ఖాతాలోనే పడిందనే చర్చ ఉంది. ఇక కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో బీసీ సంఘాలు మద్దతు ప్రకటించిన ప్రసన్న హరికృష్ణ కూడా మూడోస్థానంలో కొనసాగుతున్నారు. దీంతో బీసీ నేతలు ఇకపై పటిష్ఠమైన భవిష్యత్తు కార్యాచరణ రూపొందిచుకోవాలనే అభిప్రాయాలు బీసీల నుంచి వినిపిస్తున్నాయి.

# గచ్చిబౌలిలో వేలానికి 400 ఎకరాలు

### 20వేల కోట్ల విలువ చేసే భూములను అమ్మకానికి పెట్టిన సర్కారు

### ఫిబ్రవరి 28న భూమి వేలానికి సంబంధించి టీజీఐఐసీ

### నోటిఫికేషన్ జారీ.. బిడ్ల దాఖలుకు ఈనెల 15వ తేదీ గడువు



**హైదరాబాద్, మార్చి 4:** అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సేకరించేందుకు గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ విశాలమైన భూమికి మాస్టర్ లేఅవుట్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కి అప్పగించింది. ప్లాట్‌లను డిజైన్ చేసి వేలం వేయడానికి కన్సల్టెంట్ల ఎంపిక కోసం టీజీఐఐసీ బిడ్‌లను ఆహ్వానించింది. డిసెంబర్ 2023లో అధికారం చేపట్టి న తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న మొదటి ప్రధాన భూవేలం ఇదే. ఈ వేలం ద్వారా ప్రభుత్వం రూ.20,000 కోట్లకు పైగా సేకరించాలని ఆశిస్తోంది. ఈ భూమి వేలానికి సంబంధించి గత నెల 28న టీజీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. బిడ్ల దాఖలుకు ఈ నెల 15 ఆఖరి తేదీగా నిర్ణయించారు. గచ్చిబౌలి స్టేడియాన్ని ఆనుకుని ఉన్న అతి ఖరీదైన భూమి.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(పీ) వద్ద ఉన్న 400 ఎకరాల స్థలం కోసం ప్రపంచస్థాయి మాస్టర్‌ప్లాన్ లేఅవుట్‌ను అభివృద్ధి చేయాలని టీజీఐఐసీ ఆలోచిస్తోంది. ఎంతో ఖరీదైన ఈ స్థలం గచ్చి బౌలి స్టేడియాన్ని ఆనుకుని, హెచ్‌సీ యూ పరిధిలో ఉంది. ఈ భూమిని దశలవారీగా అభివృద్ధి చేసి వేలం వేస్తారు. ప్రభు త్వ ఖజానాకు భారీగా నిధులు పోగయ్యేందుకు కొనుగోలుదారులను లక్ష్యంగా చేసుకుని ఈ వేలం ఉండనుంది. ఎంతో డిమాండ్ ఉన్న ఈ భూమి నగరానికి పశ్చిమాన వేగం గా అభివృద్ధి చెందుతున్న ఐటీ ప్రాంతానికి దగ్గర్లో ఉంది. హైటెక్ సిటీ నుంచి 8 కి.మీ, పంజాగుట్ట క్రాస్‌రోడ్స్ నుంచి 17 కి.మీ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 22 కి.మీ, శంషాబాద్ విమానాశ్రయం నుంచి దాదా పు 33 కి.మీ దూరంలో ఉందని బిడ్ డాక్యుమెంట్ పేర్కొంది. సైబరాబాద్ పరిధిలోని ఈ ప్రాంతంలో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి కీలకమైన వాణిజ్య ప్రాంతాలు కొనుగోలుదారులను ఆకర్షిస్తాయని సర్కా రు భావిస్తోంది. హైదరాబాద్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (సీబీడీ)గా సమిష్టిగా గుర్తించబడి న ఈ ప్రాంతం 100 కంటే ఎక్కువ పెద్ద ఐటీ, బీఎఫ్ఎస్ఐ గ్లోబల్ కంపెనీలకు నిలయంగా ఉంది. ఇక్కడ 10 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది.

**గతేడాది కేసు గెలిచిన సర్కారు..**

400 ఎకరాల ఈ భూమిని 2006లో అప్పటి కాంగ్రెస్ సర్కారు ఐఎంజీ అకడమి క్స్, భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. అయితే అదే ఏడాది సర్కారు ఈ కేటాయిం పులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఐఎంజీ అకడమిక్స్, భారత్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టుకు వెళ్లాయి. అదే ఏడాది నవంబర్ 29న కోర్టు స్టే ఇచ్చింది. తుది తీర్పు వెలువడే వరకు భూమి ప్రభుత్వ అధీనంలో ఉండాలని కోర్టు స్పష్టం చేసింది. 2006 నుంచి 2024 వరకు సుదీర్ఘ కాలం కోర్టులో కేసు నడిచింది. గతేడాదే ప్రభుత్వానికి అనుకూ లంగా తీర్పు వచ్చింది. అసలే ఆర్థిక కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ సర్కారుకు సరిగ్గా సరైన సమయంలో ఈ భూమి ఆర్థిక వనరుగా మారింది.

# గాంధీజీ కోరుకున్న దేశం కావాలి

### నడుస్తున్నది కార్పొరేట్ రాజ్యం

### భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి

### పెట్టుబడిదారుల దేశంగా కాదు

### చిన్న మధ్యతరగతిలపై పన్నుల భారం పడుతోంది

### ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరికి ప్రశ్నించే హక్కుంది

### ప్రజాఉద్యమాల జాతీయ వేదిక సభలో కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 4:** భారతదేశం ఉత్పత్తి దారుల దేశంగా ఉండాలని, పెట్టుబడిదారుల దేశంగా కాదని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. మహాత్మాగాంధీ కోరుకున్న ట్లుగా దేశం ఉండాలని, కానీ ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజ్యం నడుస్తోందని ఆమె విమర్శించారు. మార్చి 1 నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక 30వ వార్షికోత్సవ సభలలో భాగంగా మంగళవారం 'రాజ్యాంగం, ప్రజా స్వామ్య పరిరక్షణలో పార్టీల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు ఆమె రాట్నంపై నూలు వడికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో చిన్న మధ్యతరగతి ప్రజలపై భారీగా పన్నుల భారం పడుతోందన్నారు. అంబానీ, అదానీలతో పాటు పేదలు కూడా పాలప్యాకెట్ నుంచి ఇతర వస్తువులపై ఒకేలా పన్నులు కడుతున్నారన్నారు. భారత్‌ను ఉత్పత్తిదారుల దేశంగా మార్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుం దన్నారు. గాంధీజీ సూత్రం ప్రకారం పార్టీలు, ప్రభుత్వాలు అంత్యోదయం కోసం పనిచేయాలన్నారు.

**ప్రశ్నించే హక్కు ఉంది..:**

ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రతిఒక్కరికీ ప్రశ్నిం చే హక్కు ఉందని మీనాక్షి నటరాజన్ అన్నారు. అందుకోసం ప్రత్యేక అనుమతి అవసరం లేదని చెప్పారు. సోమవారం మూసీ పరివాహక ప్రాంత పర్యటనకు వెళ్లిన సామాజికవేత్త మేధా పాట్కర్‌ను అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజా ఉద్యమాలు చే సామాన్య బడుగు బలహీనవర్గాల తరుపున మాట్లాడుతు న్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య రక్షణకు, ప్రజల తరుపున పనిచేయాలని సూచించారు. విద్యార్థిగా ఉన్నపుడు మేధాపాట్కర్ లాంటి వారిని చూసే తాను స్ఫూర్తి పొంది ప్రజా ఉద్యమాలు, రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తాను సర్వోదయ కార్యకర్తగా పనిచేశానని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు రాజులగా వ్యవహరిం చెప్పారు. దేశంలో చాలా నిర్ణయాలు ప్రజలకు, పర్యావరణ నికి వ్యతి జరుగుతున్నాయని, దీనిపై ప్రభు త్వాలు, రాజకీయ పార్టీలు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

# మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 50 బస్సులను మహిళా సమాఖ్యలకు అప్పగించనున్నారు.

**మొదటి దశలో 4 ఉమ్మడి జిల్లాల పరిధిలో..**

ప్రభుత్వ ష్యూరిటీతో అందుకున్న బస్సులను మహిళా మండల సమాఖ్యలు ఆర్టీసీ యాజామాన్యానికి అప్పగించనున్నాయి. ఒక్కో బస్సుకు యాజమాన్యం ప్రతి నెలా 5వ తేదీ లోపు రూ.77,220 చొప్పున అద్దె చెల్లించనున్నది. తద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు సర్కార్ ఊతమివ్వ నున్నది. ఒక్కో బస్సు ధర రూ.36 లక్షలు కాగా, వడ్డీ 9.51% తో ఏడేళ్ల పాటు కిస్తీలు చెల్లించాల్సి ఉంటుంది. బస్సుల రిజిస్ట్రేషన్ టీజీఎస్‌ఆర్టీసీ పేరుతో ఉంటుంది. బీమా ఖర్చులను మాత్రం మహిళా సంఘాలే భరించాల్సి ఉం టుంది. బస్సులను ఆర్టీసీ పేరిట కొనుగోలు చేస్తున్నందున ప్రత్యేకంగా ప్రొక్యూర్ మెంట్ కమిటీ ఏర్పాటు అవసరం కూడా లేకపోయింది. బస్సులకు సంబంధించిన పెట్టుబడి ఆర్టీసీ, మహిళా సంఘాలు సగం సగం పెట్టుబడి పెడుతున్నట్లు సమాచారం.

**ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..**

600 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. అద్దె బస్సులతో ఆర్టీసీ కార్మికులకు పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు. ఇప్పుడు ఆర్టీసీ పేరిట మహిళా సంఘాలు కొనుగోలు చేస్తున్న బస్సులకు డ్రైవర్లు మా కార్మికులే ఉంటారు. వాటి నిర్వహణను సైతం ఆర్టీసీ యాజమాన్యమే చూసుకుంటుంది. తద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుంది. ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు వ్యక్తులతో కొనుగోలు చేస్తేనే ఆర్టీసీకి పెద్ద ప్రమాదం. ఎలక్ట్రిక్ బస్సులను సైతం ప్రభుత్వమే కొని ఆర్టీసీకి అప్పగించాలి. **–థామస్‌రెడ్డి, ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్**

**మహాలక్ష్మి పథకం కోసమేనా..**

మహిళా సమాఖ్యలకు కేటాయించిన 600 బస్సులనూ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లకు వినియోగిస్తారని తెలిసింది. అదే నిజమైతే.. ఆ బస్సులన్నీ మహాలక్ష్మి పథ కం కోసమే ఉపయోగిస్తున్నట్లే లెక్క. తొలి విడతగా 150 మండలాల పరిధిలోని మహిళా సమాఖ్యలకు 150 బస్సు లు అప్పగించనున్నది. అందుకు అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాల (ఉమ్మ డి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలు) పరిధిలోని 150 మండల మహిళా సంఘాలను గుర్తించారు. రెండో విడతలో మిగిలిన 450 మండల సమాఖ్యలకు బస్సులు అందించన్నారు.

# ఇంకా ఎంత సమయం కావాలి?

(మొదటి పేజీ తరువాయి)

తగిన సమయం, ఫిరాయింపులపై నిర్ణయానికి సంబంధించి స్పీకర్ కార్యాలయానికి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక నోటీసులు అందలేదని చెప్పారు. దీంతో అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం సహా ప్రతివాదులు అందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టుతోపాటు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రీ నేరుగా నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. నోటీసులపై ఈ నెల 22లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను 25న నిర్వహిస్తామని తెలిపింది. దీన్ని అత్యంత ప్రాధాన్య కేసుగా పరిగణించి 25న తొలి కేసుగా లిస్టు చేయాలని రిజిస్ట్రీని ఆదేశించిం.

# కార్యకర్తలే పార్టీకి ఆయువు పట్టు..

**కార్యకర్తలను గౌరవించుకుందాం..**
**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి...**
**నాయకులు ప్రజలతో మమేకమవ్వండి...**
**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటండి...**
**ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్..**

**గాంధీ భవన్‌లో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం..**

**మంత్రులు, ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : కార్యకర్తలే పార్టీ కి ఆయువు పట్టని, కార్యకర్తల శ్రమతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని కాంగ్రెస్ నాయకులకు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్ మంత్రులు దామోదర్ రాజ నరసింహ,కొండ సురేఖ మరియు ముఖ్య నేతలతో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి వచ్చామన్న విషయాన్ని నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా నిలబడుతూ సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలన్నారు.నాయకులు హైదరాబాద్ నుంచి కదిలి క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.నాయకులంతా విబేధాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

అనంతరం నీలం మధు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పార్టీ పెద్దలు సూచనలకనుగుణంగా ముందు కు వెళ్తామన్నారు. కార్యకర్తలను గౌరవిస్తూ వారి ప్రతి కష్టసుఖాల్లో అండగా నిలబడి కడుపులో పెట్టి చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఇప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చరవేస్తూ ప్రణాళిక బద్ధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో మెదక్ పార్లమెంట్ పరిధిలో సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇంచార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లు,ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.



## పటాన్‌చెరు కిష్టారెడ్డిపేట్‌లో శ్రీ దుర్గామాత జాతరలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ గ్రామంలో శ్రీ దుర్గామాత జాతరలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్. అనంతరం ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కృష్ణ , మాణిక్యం, సత్యనారాయణ, పెంటేష్, గ్రామ పెద్దలు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## నాచారంలో నిర్మిస్తున్న వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నాచారం బాబా నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్ద నాలాపై 94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు జలమండలి జియంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఇ నాగేందర్ డిఈ బాలకృష్ణ ఏఇ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ జలమండలి మేనేజర్ సిరాజ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోరబండ నూతన డి.ఐ గా బాధ్యతలు చేపట్టిన సైదులు గరికపాటి



జూబ్లీహిల్స్: బోరబండ పోలీస్ స్టేషన్ లో నూతన డి.ఐ గా జి సైదులు సోమవారం బాధ్యతలు చేపట్టారు.. గతంలో చాదర్ ఘాట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్గా పనిచేసి బోరబండ కి బదిలీపై వచ్చారు.. ఈ సందర్భంగా డిఐ సైదులు మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు..పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న హబీబ సుల్తానా

జూబ్లీహిల్స్ 4 మార్చ్ (వాయిస్ టుడే): పవిత్ర రంజాన్ మాంసం సందర్భంగ మంగళవారం బొరబండ డివిజన్ మధుర నగర్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీక్ (బబ్లీ) నివాసం లో ఎర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి హజరైన బోరబండ కార్పొరేటర్ .బాబా ఫసియుద్దిన్ సతిమని హబీబా సుల్తాన. ఈ కార్యక్రమంలో బస్తీ అద్యక్షులు చేట్టి దేవెందర్, ముత్యాల మహెష్, జావీద్, ఖాన్ సాబ్, నజిమ్ తదితరులు పాల్గోన్నారు.



## ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ఆరెకటిక సంఘం అధ్యక్షులు చకోలెకర్ శ్రీనివాస్**

బషీర్‌బాగ్, మార్చ్ 04 ( వాయిస్ టుడే): ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 200 కోట్లు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ఆరెకటిక సంఘం అధ్యక్షులు చకోలెకర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం బషీర్బాక్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సంఘం నేతలు డా. విజయభాస్కర్, నర్సింగ్ రావు, ఎస్. రవికుమార్లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కోకాపేటలోని ఆరెకటిక సంఘ భవనానికి నిధులు కేటాయించాలని కోరారు. ఆరెకటిక సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆరెకటిక కులస్తులను కనీసం చర్చించిన దాఖలు లేవన్నారు. ఆరె కులస్తులకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని కోరారు. ఈనెల 10న హైదరాబాద్ లో ఆరెకటికులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఆరెకటికలకు సంక్షేమ పథకాలలో, రేషన్ కార్డ్స్, సబ్సిడీ లోన్లు వాటిపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు, అశోక్, సునీత, యశ్వంత్ రావు, జితేందర్ కృష్ణ పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాలను సిఎం సమీక్షించుకోవాలి



కుత్బుల్లాపూర్ మార్చ్ 4(వాయిస్ టుడే ): ప్రస్తుత ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవాని ఎందుకు గల కారణాలును సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించుకోవాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. సిపిఐ మక్దుం నగర్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఎవరు ఉంటే వారికే అనుకూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచుకోవడం ప్రజలో వస్తున్న మార్పును చూపిస్తుందని,కావున సిఎం ప్రస్తుత ఫలితాల పై సమీక్షా చేసుకోవాలని ముక్యంగా గత ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీం హామీ పై మాట్లాడక పోవడం వల్ల ఉపాధ్యాయులు నేడు తిరస్కరించారాని కావున గత ఎన్నికలో ఏవైతే హామీ ఇచ్చారో వాటి అమలు కొరకు ఇప్పటికైనా వాటి అమలుకొరకు పునుకోవాలని, అదే విదంగా గత ప్రభుత్వ హయాంలో ఏ విదంగానైతే ప్రభుత్వ భూములు కబ్జా జరిగాయో నేడు మళ్ళీ అదే కబ్జాదారులు దర్జాగా కబ్జాలను చేస్తున్నారని దీనికి స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుందని, దాని వల్ల ప్రజల్లో గత బిఆరఎస్ కు నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావిస్తున్నారని దీని వల్ల బీజేపీ బలపడే ప్రమాదం ఉందని కావున సిఎం వెంటనే ప్రభుత్వ భూములను,చేరువులను కబ్జాదారుల నుండి వెన్నకి తీసుకోవడం,అలాగే గత హామీలైన పెన్షన్,రుణమాఫీ,రైతుబందు అందరికి అందిస్తేనే రానున్న ఎన్నికలో గెలుస్తారని లేకపోతే ఓడిపోతారని కావున సమయం ఉన్నపుడల్లా సిపిఐ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులు,రైతులు,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గత ఎన్నికల సమయంలో సిపిఐ మిత్రపక్షానికి 2 ఎమ్మెల్సి స్థానాలు ఇస్తామని ఇచ్చినా హామీని నిలపెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు,శ్రీనివాస్,కౌన్సిల్ సభ్యులు సామెల్,రవి,ముసలయ్య లు ఉన్నారు.



## మహిళాదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని మాజీ డిప్యూటీ మేయర్ ఆహ్వాన పత్రిక

కుత్బుల్లాపూర్ మార్చ్ 4(వాయిస్ టుడే): నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 07-03-2025 శుక్రవారం రోజు నిజాంపేట్ లో సప్తపది గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో జరగనున్న మహిళాదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించిన ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు.



## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

కుత్బుల్లాపూర్ మార్చ్ 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు_న్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు



## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ

**కార్పొరేటర్ సిఎన్ రెడ్డి**

జూబ్లీహిల్స్.. 4 మార్చ్ (వాయిస్ టుడే): రహేమాత్ నగర్.. కార్పోటర్ కార్యాలయం లో జిహెచ్ఎంసి మరియు మహిళల సంఘాలతో కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.. వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళల కలను నిజం చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేస్తుందని రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న జరగబోయే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్లో జరగబోయే భారీ బహిరంగ సభకు రహమత్ నగర్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున మహిళ లను తరలిరావాలని మహిళా సంఘాలను కోరారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సంఘాలతో కలిసి కేక్ కట్ చేసారు..ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిపిఓ. వెంకట కిషన్ రావు జిహెచ్ఎంసి. సి ఓ వెంకటయ్య మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ఆలయంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనినేత్రం
హైదరాబాద్
బుధవారం, 5 మార్చి 2025



## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పగడ్బందీ ఏర్పాట్లు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఈనెల1నుండి 11వరకు జరిగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాక సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ ఈ. ఓ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్,రెవెన్యూ శాఖ, దేవాదయ శాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్,వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను ,సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, సిపిఆర్ బృందాలను ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను , శానిటేషన్ పనుల కోసం పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి,యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు సేవలు అందించాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని మీసేవ నిర్వాహకులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వంకు మధ్య వారధి మీసేవ అని అన్నారు. ఇందులో భాగంగా వికలాంగుల కొరకు నూతనంగా వచ్చిన (యు డి ఐ డి) యూని క్ డిసబిలిటీ ఐడెంటిటీ కార్డు పోర్టల్ గురించి వివరించడం జరిగింది. మీ సేవలో చేసే దరఖాస్తులు ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మీసేవ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయికుమార్, జిల్లాలోని మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.



## రైతులకు సాగునీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పొలాలు ఎండిపోతున్నాయని రైతులు సాగునీరు విడుదల చేయాలని కోరిన వెంటనే రెండు రోజుల క్రితం కాల్వను పరిశీలించి ఇచ్చిన మాట ప్రకారం మంగళవారంరోజు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ముత్తిరెడ్డిగూడెం వద్ద రైతులను ఒప్పించి దీప్తి హోటల్ పక్కన ఆగి ఉన్న బస్వపురం కాల్వ పనులు పూర్తి చేయించి బస్వపురం ప్రాజెక్ట్ నుండి గచ్చు బాయి చేరువుకు నీటిని విడుదల చేశారు ఈ కాల్వ ద్వారా పెంచికల్ పహాడ్, రామచంద్రాపురం, కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరిగూడెం, వీరవెల్లి చెరువులు నిండుతాయి నీటి విడుదలపై రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు రైతులతో కలిసి నీటి ప్రవాహాన్ని పరిశీలించి నీరు రావడంతో పూలు చల్లి సంబరాలు జరిపారు.

# బహుళ విభాగ ఆవిష్కరణల ప్రోత్సాహానికి 'మూర్తి'

### జాతీయ సైన్స్ దినోత్సవం నాడు శ్రీకారం

### పరిశోధనా సంస్కృతికి పెద్దపీట

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పరివర్తనాత్మక పరిశోధన సంస్కృతిని పెంపొందించే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గణనీయమైన ముందడుగు వేసింది. గీతం ప్రాంగణాలన్నింటిలో మల్టీడిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రాన్స్లేషనల్ ఇనిషియేటివ్స్ (MURTI) అనువాద చొరవలపై బహుళ విభాగ పరిశోధనా విభాగం) లను ఏర్పాటు చేసింది. జాతీయ సైన్స్ దినోత్సవం నాడు గీతం హైదరాబాద్ లో శ్రీకారం చుట్టుకున్న ఈ చొరవ విభిన్న రంగాలకు చెందిన పరిశోధకుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి, సాంప్రదాయ విద్యా సరిహద్దులను అధిగమించే సంక్లిష్ట సవాళ్లకు వినూత్న పరిష్కారాలను చూపేలా రూపొందించారు. శాస్త్రీయ విచారణను పెంపొందించడానికి, కొత్త ఆలోచనలను పెంపొందించడానికి గీతం యొక్క అంకితభావానికి నిదర్శనం ఈ మూర్తి పరిశోధనా కేంద్రం.

గీతం హైదరాబాద్ ల్యాబ్ అత్యాధునిక శాస్త్రీయ పరిశోధనలో ముందంజలో ఉంది. మూడు ప్రధాన పరిశోధనా బృందాలు (ఔషధ రసాయన శాస్త్రం, జీవశాస్త్ర పరిశోధన, మెటీరియల్ సైన్స్) పరివర్తనాత్మక ప్రాజెక్టులలో చురుకుగా నిమగ్నమై ఉన్నాయి.

### ఔషధ ఆవిష్కరణలో పురోగతి

కొత్త చికిత్సా పరిష్కారాలను అభివృద్ధి చేసే ప్రయత్నాలకు మెడిసినల్ కెమిస్ట్రీ పరిశోధనా బృందం నాయకత్వం వహిస్తోంది. డెంగ్యూ జ్వరానికి సమర్థవంతమైన చికిత్సలను అందించే లక్ష్యంతో, డెంగ్యూ %=ఎ=జూ% ఎంజైమ్ ను లక్ష్యంగా చేసుకుని సంభావ్య నాన్-న్యూక్లియోసైడ్ లీడ్ లుగా ఆక్సిండోల్-5-సల్ఫోనామైడ్ ఆధారిత సమ్మేళనాలను ఆప్టిమైజ్ చేయడం ఆ బృంద ప్రాథమిక చర్యలలో ఒకటి. వారి సంచలనాత్మక పరిశోధనలో క్యాన్సర్ నిరోధక ఏజెంట్లు,




యాంటిజెన్ లక్ష్యంగా ఉన్న క్యాన్సర్ చికిత్సల అభివృద్ధి కూడా ఉంది. ఇది తదుపరి తరం ఆంకాలజీ చికిత్సలకు మార్గం సుగమం చేస్తోంది.

### హోస్ట్-పాథోజెన్ పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం-పరిష్కారాలు

అంటువ్యాధుల సంక్లిష్టతలను వెలికితీసేందుకు జీవశాస్త్ర పరిశోధన బృందాన్ని ఏర్పాటు చేశారు. క్షయ, మలేరియా పరాన్న జీవులలో హోస్ట్-పాథోజెన్ పరస్పర చర్యలను ఒక కీలక ప్రాజెక్ట్ పరిశీలిస్తోంది. వ్యాధి విధానాలపై మన అవగాహనను మెరుగుపరచడం, వినూత్న చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడం లక్షంగా పెట్టుకుంది. అదనంగా, ఈ బృందం రోగ నిరోధక విధానాలలో విప్లవాత్మక మార్పులు చేయగల లక్ష్య వ్యాక్సిన్ డెలివరీ వ్యవస్థలను అన్వేషిస్తోంది. వ్యవసాయం, ఆహార భద్రతలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడం, మొక్కల రక్షణ కోసం నానోఫెర్టిలైజర్లు, యాంటీ ఫంగ్ ఏజెంట్లను అభివృద్ధి చేస్తోంది.

### అధునాతన మెటీరియల్స్‌లో ఆవిష్కరణలు

వివిధ శాస్త్రీయ, పారిశ్రామిక డొమైన్ లలో సంభావ్య అనువర్తనాలతో కొత్త పదార్థాలపై పరిశోధనలో మెటీరియల్ సైన్స్ బృందం మార్గదర్శకంగా ఉంది. అధునాతన పదార్థాలను అభివృద్ధి చేయడంపై వారి దృష్టి నిలిపి, శక్తి నిల్వ, నానోటెక్నాలజీ, బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి రంగాలను మారుస్తుందని, అధిక పనితీరు గల పదార్థాలకు పరిష్కాలను చూపుతుందని విశ్వసిస్తున్నారు. మూర్తి ద్వారా, గీతం బేసిక్ సైన్స్, వాస్తవ-ప్రపంచ అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించే ప్రభావవంతమైన పరిశోధనలను చేపట్టడమే కాకుండా, పరిశోధనలో సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతోంది. జాతీయ విద్యావిధానం-2020కి అనుగుణంగా, గీతం విద్యార్థులను పరిశోధనలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తోంది. కొత్త తరం సమస్య పరిష్కారాలను, ఆలోచనాపరులను ప్రోత్సహిస్తోంది. మూర్తి ప్రారంభంతో, కేవలం పరిశోధన మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడం కాకుండా, ఆవిష్కరణల భవిష్యత్తుకు బాటలు వేస్తోంది.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారు శేష వాహన రూపుడై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తుల దర్శన భాగ్యం కలిగించడం ఎంతో విశేష కరమైనది. లక్ష్మీ నరసింహ స్వామి వటపత్ర శాయి అలంకరణ సేవ ఆభరణాలు ధరించి అలంకరణ రూపంలో ఆనందంగా తిరువీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తున్నాడు. అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.







## యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష ఈనెల 5 నుండి 25 వరకు



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్ట నందు ఈనెల 05 నుండి మార్చ్ 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహణాధికారులు సిఎస్ బలరాం డివో అరుణ కుమారి తెలిపారు. ఈరోజు మంగళవారం కళాశాల తరగతి గదుల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లు వేశారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం 8.30 నిమిషాల లోపు సకాలంలో పరీక్షా కేంద్రంలో ఉండే విధంగా వారు సహకరించాలని, ఆలస్యం అయితే పరీక్షలకు అనుమతించరని తెలిపారు. ప్రభుత్వ జూనియర్, ప్రైవేట్ కళాశాలలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు 168, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 194, మంది పరీక్షలకు హాజరవుతారని, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, మరియు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణకు సంబంధించిన విషయాలను ఇన్విజిలేటర్లకు తగు సూచనలు చేశారు.

# అమీన్పూర్ మండల భారతీయ జనతా పార్టీ ప్రజల సమస్యలపై మున్సిపల్ అధికారులతో చేసిన పోరాటాల ఫలితంగా పనులు ఒక్కొక్కటిగా ఫలిస్తున్నాయి

## అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోగల కిష్టారెడ్డి గ్రామ పరిధిలో గల కాలనీల ప్రజలకు మరియు పటేల్ గూడా గ్రామం పరిధిలో గల కాలనీల ప్రజలకు సంబంధించిన 1-0.వన్ డాష్ జీరో ఇంటి నంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసి సుమారుగా 1300 ఇండ్లను అమ్మిన బిల్డర్లు. కానీ గ్రామపంచాయతీ అధికారులు ఈ ఇండ్లకు మ్యుటేషన్ చేయక ఇంటి టాక్స్ లను ఇన్ని రోజులు గ్రామపంచాయతీ అధికారులు తీసుకోనందున మన గ్రామాలు మున్సిపల్ లో విలీనమైనందున మున్సిపల్ అధికారులకు ఈ యొక్క ఇంటి పన్నులు తీసుకోవాలని గత కొన్ని నెలలుగా భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మున్సిపల్ అధికారులకు పలుమార్లు 1-0 ఇంటి ఓనర్లతో కలిసి వినతి పత్రాలు ఇస్తూ ఈ సమస్యను తొందరగా తీర్చాలని మున్సిపల్ కమిషనర్ ని కోరారు ఈ సమస్య పరిష్కరించడం కొరక పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు మున్సిపల్ ఉన్నత అధికారులతో పలుమార్లు మాట్లాడిన కృషి ఫలితంగా మరియు భారతీయ జనతా పార్టీ నాయకుల చేసిన కృషి ఫలితంగా మేము చేసిన పోరాటానికి ఫలితంగా ఈరోజు అమీన్పూర్ మున్సిపల్ ఉన్నత అధికారులు ఒక్కొక్క పని చేస్తున్నారని అన్నారు అందులో భాగంగా ఈరోజు మున్సిపల్ అధికారి ఆర్ ఓ.మనోహర్ .గోపాల్ పటేల్ గూడ మున్సిపల్ ఆఫీస్ కు విచ్చేసి వారు మాట్లాడుతూ కిష్టారెడ్డిపేట్.పటేల్



గూడా రెండు గ్రామాల పరిధిలో సుమారుగా 1300 పైచిలుకు 1-0. జీరో ఇంటి నంబర్ల ఇంటి టాక్స్ విషయంలో క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుందని అని అన్నారు అందులో భాగంగా ఈ రెండు గ్రామాల కాలనీల ప్రజలు పటేల్ గూడా. కిష్టారెడ్డి పెట్ మున్సిపల్ ఆఫీసుకు వచ్చేసి ఈ యొక్క1-0.వన్ డాస్ జీరో ఇంటి టాక్స్ లను క్లియర్ చేసుకొని మీ పేర్లను కుడా సరైన విధంగా నమోదు చేయించుకోని మున్సిపల్ అధికారుల నుండి రసీదు పొందగలరని కోరారు. అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ యొక్క1-0. సమస్యను పరిష్కరించినందుకు అమీన్పూర్ మున్సిపల్ ఉన్నత అధికారులకు గౌరవ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు కి మా రెండు గ్రామాల కాలనీల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు భారతీయ జనతా పార్టీ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఉన్న సమస్యపై పోరాటం చేసి విజయం సాధించుకున్నాం అని అన్నారు రాబోయే రోజుల్లో కూడా ప్రజల సమస్యలు తీర్చడానికి ఎంతటి వారితోనైనా పోరాడి సమస్యలు తీర్చే విధంగా భారతీయ జనతా పార్టీ ముందుడి పోరాడుతాదని తెలియజేశారు... పటేల్ గూడా మున్సిపల్ ఆఫీస్ కు మరియు కిష్టారెడ్డిపేట్ మున్సిపల్ ఆఫీస్ కు ఈ యొక్క 1-0. ఇంటి టాక్స్ లు క్లియరెన్స్ చేయించుకో కొరకు ఇంటి ఓనర్స్ వెళ్లాలని అన్నారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి. రమేష్ పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఉపాధ్యాయులకు రావల్సిన బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

### విజయోత్సవ ర్యాలీలో బండి సంజయ్ కుమార్ డిమాండు

కరీంనగర్, మార్చి 04 (వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్,మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయంతో ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వంపైన ఎంత వ్యతిరేకతతో ఉన్నారో తెలియజేస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అన్నారు.బిజేపీ విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపొందటంతో రాష్ట్ర ప్రభుత్వంపైన ఉపాధ్యాయుల వ్యతిరేకత ఎంత ఉందో గ్రహించి, వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను తీర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు.ఎంతో కాలంగా ఉపాధ్యాయులకు రావల్సిన పీఆర్సీ, రావల్సిన 5 డిఏలు వెంటనే చెల్లించాలని, ఇవ్వాల్సిన గ్రాట్యూట్యూట్ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టులు, డిప్యూటి డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపుకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండు చేశారు.రాష్ట్రంలో బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని, దీనివల్ల ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని లేదంటే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్టిలకు,మరియు స్పెషల్ ఆఫీసర్లకు ఇవ్వాల్సిన జీతాలు పెంచి ఇవ్వాలని, వెంటనే వారికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మరియు ఉపాధ్యాయ సమస్యలపై బీజేపీ ప్రభుత్వాన్ని నిలదిస్తుందని,దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. అనంతరం కోర్టు చౌరస్థలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమల్ అంజిరెడ్డి, మాజి మేయర్ యాదగిరి సునీల్ రావు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్చి కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మార్కెట్‌లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం

### ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం బ్యూరో, మార్చి -04 ( వాయిస్ టుడే): నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు.నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్చి యార్డును కలియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు. గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు. తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్?కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు.

మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు. రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన

### ఏ.ఐ. తరగతి విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖాన్



ఖమ్మం , మార్చి- 04. ( వాయిస్ టుడే): సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు. ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని, పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోధించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నల్లగొండ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తిమ్మాపూర్, మార్చి 04 (వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆయన నల్లగొండ దేవస్థానాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు.భక్తుల కొంగుబంగారమైన శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి జాతరకు కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాలను నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తుంటారని,భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా రథోత్సవం, బండ్లు తిరిగే రోజు ఎలాంటి అపశృతులు దొర్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.నల్లగొండ దేవస్థానంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలం రామకష్ణ కాలనీకి చెందిన గొరిటాల సతీష్ వాటర్ ప్లాంట్ ను దేవస్థానానికి బహూకరించారని, భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ అందజేయడం మహాత్కార్యమంటూ ధాత సతీష్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారు లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,గంధ్ర శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు గాజుల అంజయ్య,బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మీరాజం,జినుక శ్రీనివాస్, మార్క మొండయ్య, రొడ్డ సాగర్, పూజారి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు

### తిమ్మాపూర్ బీజేపీ శ్రేణుల సంబరాలు

### భారీ విజయోత్సవ వాహన ర్యాలీ చేపట్టిన తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ

తిమ్మాపూర్, మార్చి 04 (వాయిస్ టుడే): ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొముర‌య్య గెలుపొందిన సందర్భంగా తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి బైక్ లతో ర్యాలీ బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్‌లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాదాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్షతో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించుకుంటుందన్నారు.బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయులందరికీ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.అలాగే మల్క కొమురయ్య గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు,కార్యకర్తలు, వివిధ అనుబంధ అనుబంద విభాగాలకు,ముఖ్యంగా తపస్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్,మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఎల్లమ్మతల్లి బోనాల జాతరకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరు

మానకొండూర్,మార్చి 04 (వాయిస్ టుడే):బెజ్జంకి మండల కేంద్రంలో జరుగుతున్న ఎల్లమ్మతల్లి బోనాల జాతరలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్ని అమ్మవారికి మొక్కులుచెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాడ్లాడుతూ ఎల్లమ్మతల్లి ఆశీస్సులు మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు.ఈ బోనాల జాతరలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగెస్ అధ్యక్షుడు ఒగ్గె దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్,పార్టీ నాయకులు చెలువేరు శ్రీనివాస్ రెడ్డి,జెల్ల ప్రభాకర్,పులి సంతోష్, లింగాల శ్రీనివాస్,మధు, భైర సంతోష్,ఎ.శ్రీనివాస్ రెడ్డి, బి.రమేశ్, శరత్, కుమార్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు పంపిణీ

ఖమ్మం ,మార్చి 4 ( వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు సహకారంతో గత ఐదేళ్లుగా విద్యార్థులకు అవసరమయ్యే ఫ్యాడ్స్ పెన్ను లను విద్యార్థులకు అందజేస్తున్నారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కార్పొరేటర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దానికోసం ఎల్లప్పుడూ వారికి కావలసిన ఎలాంటి సహకారం అయినా తప్పకుండా అందిస్తానని విద్యార్థులు వారి లక్ష్యాన్ని సాధించాలని తెలియజేశారు. నా యొక్క సహకారాన్ని విద్యార్థులకు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ధన్యవాదాలు అని తెలియజేశారు. కార్యక్రమానికి మరొక అతిథిగా విచ్చేసిన ఉమెన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో ఇంటర్మీడియట్ స్థాయి ఒక మరుపురాని విద్యార్థులు ఎల్లప్పుడూ ధైర్యంతో వారి యొక్క చదువుల్లో ముందుకెళ్లడం కోసం చురుకుగా ఉండాలని తెలియజేశారు. మంచి మార్కులను సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం నినాదంతో విద్యారంగ సమస్యలు పరిష్కరించడం కోసం పనిచేయడమే కాకుండా విద్యార్థులకు పరీక్షల పై ఉన్నటువంటి భయాన్ని పోగొట్టడం కోసం మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ అలాగే రామ్మోహన్ రావు లాంటి దాతల యొక్క సహకారంతో హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని కూడా అందిస్తూ ఉన్నామని విద్యార్థులు వారి లక్ష సాధన కోసం మరింత కృషి చేసి చదువుకోవాలని అలాగే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిర్వహించే పోరాటాలలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. హాస్టల్ వార్డెన్ స్వర్ణలత మాట్లాడుతూ వారి యొక్క సహకారాన్ని వినియోగించుకొని మరింత విద్యార్థులు చదువుకునే దానికోసం అవకాశాలను కల్పించుకోవాలని తల్లిదండ్రుల యొక్క కష్టాన్ని గుర్తించి మీ లక్ష్యాలను సాధించాలని తెలియజేశారు




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రదర్శన సదస్సు

ఖమ్మం , మార్చి 4 ( వాయిస్ టుడే ): స్థానిక ఖమ్మం మంచి కంటే మీటింగ్ హాల్ లోని మంగళవారం నాడు బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ మహిళలకు మంగళవారం ఉదయం స్థానిక మంచికంటి హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రదర్శన మరియు సదస్సు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బివికె ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు, ఇన్స్ట్రక్టర్ శ్రీమతి పి ప్రమీల మాట్లాడుతూ నేడు మహిళలు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆసరాగా మా బివికె ట్రస్ట్ నుండి ఉచిత టైలరింగ్ మరియు ఇతర శిక్షణలు ఇప్పించి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ధ్యేయమని అన్నారు.. అదే విధంగా మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సామాజిక సమస్యలపై గళం ఎత్తి నినదించాలని ప్రతి సమస్యపై ప్రతిఘటన అవసరం వుందని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత గోవిందరావు రిటైర్డ్ అధ్యాపకులు వహించారు.. ఈ కార్యక్రమంలో పి ఝాన్సీకుమారి, జి శ్రీదేవి, విజయలక్ష్మి, సామినేని నాగేశ్వరరావు, శ్రావణి, మణి, అంజని, షాహిదా,రజని, కవిత , శిరీష ,వెంకట్రావు,మరియు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ముందుగానే మహిళలకు గేమ్స్ నిర్వహించటం జరిగింది..

# చలో మరో మిలియన్ మార్చ్

### బత్తుల సోమయ్య పిలుపు



ఖమ్మం ,మార్చి 3 ( వాయిస్ టుడే) : కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి , సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలపై నిరసనగా ఈనెల 10వ తేదీన హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్ ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, తెలంగాణ అంటేనే ప్రత్యేక అసత్వ ప్రతీక , నిజాం కాలంలోనే తెలంగాణ అస్తిత్వ పోరాటం ముల్కీ నాన్ ముల్కీ రూపంలో అంకురించిందని , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ పౌరుషం తెలంగాణ అస్తిత్వం కు నిదర్శనమని తెలిపారు. ఇలాంటి తెలంగాణ పౌరులు అన్యాయాలు అక్రమాలు వివక్షతను ఏ మాత్రం సహించరని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలస పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి , విజయవంతమైందని పేర్కొన్నారు. నీళ్లు నిధులు, విధులు అన్ని దోపిడీకి గురై న తీరు , రైతుల ఆత్మహత్యలు , ఆకలి చావులు , పాలమూరు వలసలు లేని , పసి కందుల విక్రయాలు జరగని ,నిరుద్యోగుల అక్రందనలు వినిపించని , ఓపెన్ కాస్ట్ ల కా ష్టాలు కనిపించని , అడవుల అన్యాక్రాంతం , చెరువుల కబ్జా , వనరుల తరలింపు , లాండ్ , సాండ్ , డ్ర గ్స్ మాఫియా లు లేని , విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే ... మన సామాజిక తెలంగాణ లో మన నీళ్లు ,మన నిధులు, మన విధులు కోసం మే కాకుండా విద్యా ,వైద్యం ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే ... మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు వేలాది మంది రక్త తర్పణం చేశారని తెలిపారు. 1969లో తొలి తెలంగాణ ఉద్యమం ఆమరణ నిరాహార దీక్షతో ప్రారంభమైందని ఆనాడు జరిగిన ఉద్యమంలో 369 మంది , మలిదశ ఉద్యమంలో 1, 200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ మిగులు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చడం జరిగిందని ఆ విధంగా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమాల ఫలితంగా రాష్ట్రాన్ని సామాజిక తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దకుండా భౌతిక తెలంగాణగా మార్చి , అదే బంగారు తెలంగాణగా మభ్యపెడుతూ ఒకనాటి ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఒక నియంత వలె అప్రజాస్వామిక విధానాలతో .... గడిల నుండి దొరలు పాలించిన విధంగా ఫామ్ హౌస్ నుండి పాలిస్తూ , ఉద్యమకారులను అణగదొక్కి , ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. కెసిఆర్ చేసిన తప్పులు తాము చేయమని తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఒకటిన్నర సంవత్సరం గడిచిపోయిన అమలు చేయకపోవడం దారుణం అన్నారు. కెసిఆర్ వలే తాము కూడా మాటల గారడితో మభ్యపెడుతూ పాలన సాగించ వచ్చని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నట్లుగా ఉందని విమర్శించారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుండి తెలంగాణ ఉద్యమకారులు , తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు తమ డిమాండ్లు నెరవేరుస్తారని ఎదురుచూస్తూ విసిగిపోయారని , ఇక ఎదురు చూడటం ఉండదని ఇక ఎదురు తిరగడమేనన్నారు. పోలీసులు , తుపాకులు ఎదురొడ్డి , ముందుకు సాగుతూ ... జై తెలంగాణ అంటూ అమరవీరుల స్ఫూర్తితో మొత్తం ఉమ్మడి ఆంధ్ర పదేశ్ పికటిల్లే నినాదాలతో 2011 మార్చి 10న హైదరాబాద్ మహానగరంలోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన మిలియన్ మార్చ్ తెలంగాణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది అని గుర్తు చేశారు. ఈ మార్చి 10 న మరోసారి మరో మిలీనియం మార్చ్ కు తెలంగాణ అమరవీరుల జాయింట్ యక్షన్ కమిటీ సిద్ధమైందని , ఈ మరో మిలియన్ మార్చ్ లో తెలంగాణ వాదులంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని , కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

### 'జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం , మార్చి -04 ( వాయిస్ టుడే ) : ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, ఎంసిహెచ్, ఓపి, ఇన్ పెషెంట్ వార్డు, అవుట్ పేషేంట్ వార్డు, గుండె సంబంధిత సెంటర్, కళ్ల చిక్సిత కేంద్రం, గర్భిణీ స్త్రీల వార్డ్, మైత్రి ట్రాన్స్ క్లినిక్, మందులు, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ అధికారులతో కలిసి ఆసుపత్రి మొత్తం తిరిగి నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. కావలసిన వసతి ఏర్పాట్లపై, పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. దివ్యాంగులచే నిర్వహిస్తున్న పెయిడ్ పార్కింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా హాస్పటల్ లో నడుపుతున్న క్యాంటీన్ ను కలెక్టర్ సందర్శించారు. నిర్వాహకులతో ముచ్చటించారు. వైద్య కోసం వచ్చే వారికి, వారి సహాయకులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించవద్దని సూచించారు.

ఆనతరం హాస్పటల్‌లో రోగులకు, వారి సహాయకులకు సత్యసాయి సేవా అన్నదానం కార్యక్రమంలో కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు వివరించారు. హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు వైద్య సౌకర్యాలు కల్పించమని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ బి. కిరణ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఎగుమతులకు ప్రభుత్వం చొరవ చూపడం లేదు

**నిల్వ, ఎగుమతులు లేకనే తగ్గిన మిర్చి ధర**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సదస్సులో శాస్త్రవేత్త శరత్ బాబు**

**ఐక్య పోరాటాలకు సిద్ధం కండి**

**అఖిలపక్ష రైతు సంఘాల నేతలు**




ఖమ్మం బ్యూరో, మార్చి 4 (వాయిస్ టుడే): వ్యవసాయో త్పత్తుల ఎగుమతులు ముఖ్యంగా మిర్చి ఎగుమతికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని ప్రముఖ -వ్యవసాయ శాస్త్రవేత్త బలేజిపల్లి శరత్ బాబు తెలిపారు. గతేడాది పండించిన మిర్చి పెద్ద మొత్తంలో నిల్వ ఉండడం ప్రపంచ -వ్యాప్తంగా మిర్చి దిగుమతి చేసుకునే దేశాలలో వివిధ రకాల సంక్షోభాలు ఏర్పడడం కారణంగానే మిర్చి ధర గణనీయంగా -పడిపోయిందని ఆయన విశ్లేషించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభను పురస్కరించుకుని మంగళవారం మిర్చి -ధర పతనం పరిష్కార మార్గం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు -దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో శరత్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో పండించిన వివిధ రకాల మిర్చిని -పలు దేశాలు దిగుమతి చేసుకునేవి. ఈ ఏడాది దిగుమతుల విషయంలో ఆయా దేశాల స్థానిక పరిస్థితులు అన్నింటికి మించి -అమెరికాలో ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కారణమవుతున్నాయన్నారు. భారతదేశ ప్రధాని ట్రంప్ తో సమావేశమైనప్పుడు -ఎగుమతుల విషయంపై చొరవ చూపాల్సిందని శరతా బాబు అభిప్రాయపడ్డారు. భారతదేశం దిగుమతి సుంకాన్ని పెంచిందన్న కారణంతో కొన్ని దేశాలకు ఎగుమతులు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. భారతదేశంలో పండించే కొన్ని మిర్చి రకాలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందన్నారు. ఈ ఏడాది తామరపురుగు, ఇతరత్రా కారణాలతో దిగుబడి గణనీయంగా -తగ్గిందన్నారు. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ రంగ పరిరక్షణ బలమైన రైతాంగ ఉద్యమాలు సమిష్టి కార్యాచరణ అవసరమని శరత్బాబు అభిప్రాయపడ్డారు. రైతులే ఎగుమతి చేసుకుంటే దళారీ వ్యవస్థతో ఇబ్బంది ఉండదన్నారు. -ఎఫ్పివోలుగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మార్కెట్ను నిరంతరం అధ్యయనం చేయాలని, రైతులకు రైతు -సంఘాల నేతలకు సూచించారు. దేశంలో వ్యవసాయ రంగ పరిశోధనలు అనుకున్న స్థాయిలో రైతులకు ఉపయోగపడడం లేదని -దిగుబడులు, నాణ్యత పెంచే విషయంలో సరైన సూచనలు అందడం లేదన్నారు. వ్యవసాయానికి సంబంధించిన చట్టాలను సరైన -రీతిలో గౌరవించడం లేదని శరతాబాబు తెలిపారు. జీవ వైవిధ్య పంటలపై మరిన్ని పరిశోధనలు సాగాలని, ఆ పరిశోధనలు -రైతాంగానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. మిర్చి పంటకు భవిష్యత్తు ఉందని ఎగుమతి అవకాశాలు తప్పక లభిస్తాయని -శరత్బాబు స్పష్టం చేశారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర నిర్ణయం విషయంలో మరింత పురోగతి రావాలని కేంద్ర మంత్రి మిర్చి ధర రూ. 11781 కొనుగోలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు.

### ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం..

ఐక్య పోరాటాలతోనే వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతు సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. మోడీ -సర్కార్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ వస్తున్నదని రైతుల గురించి పట్టించుకునే స్థితిలో లేదన్నారు. దేశంలోనే మిర్చి ఉత్పత్తిలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ప్రభుత్వం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని నాఫెడ్ ద్వారా క్వింటా రూ. 25వేలు చొప్పున మిర్చిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు వేదికపైకి అతిథులను ఆహ్వానించగా రాష్ట్ర రైతు సంఘం -అధ్యక్షులు బాగం హేమంతరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సి తాతా మధు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు -నల్లమల వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు గుర్రం అచ్చయ్య, మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు. కొండపర్తి గోవిందరావు వందన సమర్పణ చేశారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత నాగండ్ల శ్యామలమ్మ కన్నుమూత

**నివాళులర్పించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పాలేరు,మార్చి 4 (వాయిస్ టుడే) నియోజకవర్గంలోని జుజ్జుల్ రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నాగండ్ల. శ్యామలమ్మ అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు.విషయం తెలుసుకొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళు లర్పించారు.మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపి సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కణతాల నాగయ్య, నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి,కొండా మహిపాల్, శేఖర్ రెడ్డి, పడిశాల వినయ్, వేముల కవి కుమార్,తదితరులు పాల్గొన్నారు...



## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలబోతా పాటల సిడి ఆవిష్కరణ

**పాటల సిడి ఆవిష్కరణ చేసిన మంత్రి పొన్నంప్రభాకర్**

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 5 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ కళాకారుల సిడి ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంత్రిచేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకై తమ ఆటపాటలతో ధూంధాం కార్యక్రమాలతో ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆనాటి తెలంగాణ ఉద్యమ కళాకారులకు తొలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది కళాకారులకు కొలువులు ఇచ్చి నిజమైన కళాకారులకు పూర్తిస్థాయిలో ఆదుకోలేక విఫలం అయింది. కానీ నేటి ప్రభుత్వం మిగతా కళాకారులకు అందరికీ న్యాయం చేస్తామని రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మా ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు అందరిని గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు నేర్నాల కిషోర్ అన్న సారాధ్యంలో లో సతీష్ అన్న నేతృత్వంలో మన ఉప్పల్ గ్రామ కళాకారుడు బడిబాట రచయిత బండారి సుధాకర్ రచించి పాడిన " ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలపోత" పాటల ఆడియో సిడిని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి మరియు నేర్నాల కిషోర్ అన్న చేతుల మీదుగా నేడు ఆవిష్కరించడం జరిగింది.



## బీఏస్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలి

**తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ అలుగు వర్షిణిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల (వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి) మార్చ్ 4 : జగిత్యాల్ జిల్లా కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్‌లో గల బీఏస్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి ఈ యొక్క కళాశాలను అనుబంధం చేయాలని కోరారు. ఇటీవల కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని సెక్రటరీ కి తెలియచేసారు. విద్యార్థులకు ప్రయోగశాల (ల్యాబ్) ఏర్పాటు మరియు మౌలిక సదుపాయాలు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ సంస్థల పరిధిలో ఉన్న కోరుట్ల మహిళ బీఏస్సి వ్యవసాయ కళాశాల. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధం ప్రతిష్టాత్మక రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధం చేయాలని కోరారు. ఈ అనుబంధం ద్వారా విద్యార్థులకు మెరుగైన వనరులు, అధ్యాపకులు మరియు పరిశోధన అవకాశాలకు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ అనుబంధం ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి. సరిపోని కళాశాల పాఠశాల భవన సదుపాయాలు మరియు తీవ్రమైన మౌలిక సదుపాయాలు ఈ కళాశాల ఎదుర్కొంటుదని తెలిపారు.

బాలికల విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు అదనపు గదుల వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని తెలిపారు. ల్యాబ్ ప్రయోగశాల స్థాపన వ్యవసాయ విద్యకు శిక్షణ ప్రయోగశాల అవసరం అయినప్పటికీ ఈ కళాశాలలో ప్రయోగశాల లేదని అత్యాధునిక పరికరాలతో ఆధునిక ప్రయోగశాల స్థాపనకు అవసరమైన నిధులను అందించాలని కోరారు.



## మణుగూరు నుండి చర్లకు పడవ ప్రయాణాన్ని పరిశీలించిన కలెక్టర్

**చర్ల ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 4 : మణుగూరు నుండి గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా చర్లకు ప్రయాణించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. మంగళవారం మణుగూరు పర్యటన అనంతరం కలెక్టర్ గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల మండలం పెద్దిపల్లి కు ప్రయాణించారు. అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి చింతకుంట ఇసుకరీచులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీచ్ లలో రెవెన్యూ, మైనింగ్ టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ శ్రీని వాస్, మైనింగ్ శాఖ అధికారి దినేష్, సొసైటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ఆవిష్కరణ

**మండల తాహసిల్దార్, ఎస్సై, ఎంఈఓ లకు క్యాలెండర్లు అందజేత**

**పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుంట ఏడుకొండలు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి**



వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో మార్చి 4 మంగపేట : జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆదేశాల మేరకు స్టేట్ కమిటీ మంగళవారం నాడు వారి క్యాలెండర్ ను మంగపేట మండలంలో మండల ఉపాధ్యక్షులు గుడిసేవ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల తాహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై టివిఆర్ సూరి, ఎంఈఓ మేనక లకు క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ సి చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కుంట ఏడుకొండలు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ సంస్థ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, మండల ఇన్చార్జి మలికంటి శంకర్, మండల కమిటీ సభ్యులు దాసరి ముత్తయ్య, రవి, శ్రీరామ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విజయంతో రాయికల్ బిజెపి నాయకుల సంబరాలు

రాయికల్( వాయిస్ టుడే): ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య అఖండ విజయం సాధించిన సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద రాయికల్ బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల మహేశ్,రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడగం శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ మేధావి వర్గం టీచర్లు అందరూ బిజెపి వైపే ఉన్నారని ఈ విజయంతో ముందు స్థానికంగా జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిస్తూ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్ సాయిరాజ్, సామల్ల సతీష్, కడార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కునారపు భూమేష్ , ఓబీసీ మోర్చ అధ్యక్షులు తోపారపు ఆశన్న, సింగని సతీష్ ,దళిత మొర్చ అద్యక్షుడు బన్న సంజీవ్ ,గిరిజన మోర్చ నాయకులు తిరుపతి నాయక్ మరియు సీనియర్ నాయకులూ గోపాల్ జీ ,అశోక్ జి, బూత్ అధ్యక్షులు అందే శంకర్, రవి కిరణ్,ఎల్లాగౌడ్, కంటే భూమేష్, గంట సుధాకర్, కనుక ప్రభాకర్, ఆడేపు రాజీవ్,కట్టెకోల రాజ్ కుమార్,,నాయకులు సత్యం , చింత రాజేష్, మచ్చ శంకర్ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అత్రం రవి,పట్టణ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబం దశదిన కర్మలకు సహాయం

ములుగు (వాయిస్ టుడే బ్యూరో) మార్చి 04 : మంగపేట: మంగపేట మండలం రమ ణక్కపేట గ్రామంలో నీరు పేద కుటుంబంకు చెందిన తెల రమణ (45) ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందాగా వారి కుటుం బంను కొమరం సందీప్ పరామర్శించి మార్చి 6 వ తారీకు జరిగే దశ దిన కర్మలకు తన వంతు సహా యంగా 50 కేజీల బియ్యం సహృ దయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో జాన పట్ల జయరాజు,మం చాల నాగేంద్ర కుమార్, ఓదెల కిషోర్,బాణపల్లి మధు,మొరుమ్ నరసిం హ రావు,రావుల సం దీప్,గుండామల్ల నరసిం హ రావు,బాబు, మణి కంఠ,మహిళాలు రాధ, వెంటక నర్సమ్మ, రాధా, పాల్గొన్నారు.



## నర్సరీలను కంటికి రెప్పలా కాపాడాలి....

**ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

పాలేరు, మార్చి4 (వాయిస్ టుడే )నియోజకవర్గంలోని జుజ్జుల్ రావుపేట, మునిగే పల్లి గ్రామాలలోని నర్సరీలను మంగళవారం కూసుమంచి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈ నర్సరీలలో పెంచే మొక్కలను మనం కంటికి రెప్పలా కాపాడాలని కోరారు. ప్రతీ రోజు మొక్కలను పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అవసరం మేరకు మొక్కలకు నీటిని అందించి, నూటికి నూరు శాతం నాణ్యమైన మొక్కగా అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎపీ ఓ అప్పారావు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు రవి శంకర్,ఫీల్డ్ అసిస్టెంట్లు రామారావు తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో జయరాం నాయక్**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 4 : జడ్చర్లబీనవాబ్ పేట మండలం పరిధి లో గ్రామాలలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.మంగళవారం నవాబుపేట్ మండలం పరిధిలోని ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి కూలీలతో సమావేశమై వాళ్ల సమస్యలను తెలుసుకున్నారు. కూలీలకు పని సమయంలో త్రాగు నీరు తప్పకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు ,వడదెబ్బ తగలకుండా నీటిలో ఓఆర్ఎస్ పాకెట్లు కలుపుకొని తాగాలని సూచించారు ,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ కూలీలకు పంపిణీ చేశారు. అనంతరం లింగంపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ లో భాగంగా నిర్మిస్తున్న కొంగళ్ళ లక్ష్మి పౌల్ట్రీ షెడ్డును సందర్శించారు. కూలీలతో మాట్లాడుతూ షెడ్డు నాణ్యతగా ప్రణాళిక బద్ధంగా నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ స్వేత ఫీల్డ్ అసిస్టెంట్ జంగమ్మ లింగం పల్లి ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలి: సిపిఎం అల్లి దేవేందర్



చేవెళ్ల..మార్చి 4(వాయిస్ టుడే) సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కమిటీ కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం అజీజ్ నగర్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరైనారు అజిత్ నగర్ లోని బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా అజిత్ నగర్ రెవెన్యూ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అజీజ్ నగర్ లో దోమల బెడద తీవ్రంగా ఉందని గాంధీ విగ్రహం వద్ద ఉదయం సాయంత్రం ట్రాఫిక్ విపరీతంగా ఉందని రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటి వల్ల దుమ్ము దూళి అనేకం వస్తున్నాయని ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని అజిత్ నగర్ గాంధీ విగ్రహం వద్ద ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించాలని ట్రాఫిక్ పోలీసులను కోరారు. ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు ఎర్రవల్లి శ్రీనివాస్, అజీజ్ నగర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు దప్పు మహేందర్, యేసు, ఉస్మాన్, రాజేందర్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 5 మార్చి 2025



## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన జిల్లా యువజన సంఘం అధ్యక్షులు భూం రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి4: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లవన్ కుమార్ మరియు శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లడంతో మంగళవారం రోజున ప్రాథమిక పాఠశాలలో సాల్వతో సత్కరించి, ఘనంగా సన్మానించిన రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘం అధ్యక్షులు అమ్మిశెట్టి భూమిరెడ్డి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, జగత్ పాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 4: బోయినిపల్లి మండలం మల్లాపూర్ (ఆమ్లెట్ గ్రామం రేగుల పల్లి) బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వల్లకొండ భూంరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ మండల కో-ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జు, మాజీ సర్పంచ్ లు చిందం రమేష్,శంకరయ్య,గుంటి శంకర్, అరె రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి మార్చి 4: రాజన్న సిరిసిల్ల బోయిన్ పల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్య కుడికాలు (తొంటి) ఆపరేషన్ జరుగగా విషయం తెలుసుకొన్న చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొన్నారు.

వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు రాజారాం, మాజీ మండల కో-ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జు,మాజీ సర్పంచ్ లు చిందం రమేష్ గుంటి శంకర్, ఆరెపల్లి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, గ్రామ ఉపాధ్యక్షులు నల్లల కమలాకర్ గారు సెంచు ఎల్లారెడ్డి గారు మోకిడే హరీష్ గారు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ దూస రాజశేఖర్ ఉపసర్పంచ్ మేడిద మల్లయ్య రవి బూర్గుల మహేందర్ ఉన్నారు.



## బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట: దాస్యం

హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి పెద్దపీట వేయడం జరిగిందని మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వివరించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హనుమకొండ సిటీజన్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ నాయకులు అబ్బు ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... తెలంగాణలో సర్వమత సౌభ్రాతృత్వం విలసిల్లుతుందని అన్నారు. మత సామరస్యానికి, పరమత సహనానికి తెలంగాణ నెలవని తెలిపారు. అల్లా కృపతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అల్లా బోధించిన ప్రేమ, శాంతి మార్గాల్లో పయనిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా సుధాకర్ రెడ్డి స్వరూప రాణి, మైనార్టీ నాయకులు ఖుద్దూస్, మహమ్మూద్ బ్రూహాన్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం... మండిపడుతున్న బీజేపీ నేతలు

పాలేరు,మార్చి 4(వాయిస్ టుడే) మేము ఎంత చెప్పినా, ఎంత మొర పెట్టుకున్నా, పత్రికలు ఎంత ఘోషించినా అధికారుల తీరులో మార్పు ఏమాత్రం రావటం లేదని,దానికి నిదర్శనం నియోజకవర్గంలోని తురుకగూడెం నుండి కిష్టాపురం రహదారేనని, అధికారుల నిర్లక్ష్యానికి చిరునామాగా కొనసాగుతుందని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. మంగళవారం పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి రహదారి,కల్వర్టు నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...



గతంలో సీసీ రోడ్లు నిర్మాణంలో, భవన నిర్మాణం పనులులో వాడిన ఇసుక నాసిరంగా ఉందని,నాణ్యత ప్రమాణాలు పాటించటం లేదని అధికారులకు గతంలో ప్రజావాణిలో పిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవని విమర్శించారు.దీంతో రెచ్చిపోయిన కాంట్రాక్టర్ మరింత దారుణంగా రహదారిని, కల్వర్టును నిర్మిస్తున్నారని,ఇక్కడ వాడుతున్న ఇసుక అత్యంత నాసిరకంగా ఉందని తెలిపారు. వందకు వందశాతం నిర్మాణంలో వాడుతున్న ఇసుక,ఎటువంటి నాణ్యత లేకపోగా,అది మొరం కంటే దారుణంగా ఉందని ఎద్దెవా చేశారు.

ఎందుకు పనికి రాని ఇసుకను కల్వర్టు నిర్మాణంలో ఎలా వాడుతున్నారో సంబధిత అధికారులు తెలియాలని ఎద్దెవా చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవటం ప్రజలకు శాపంగా మారుతోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా ధనం లెక్కకు మించి వృధా అవుతుందని దుయ్యబట్టారు. అధికారులు , కాంట్రాక్టర్ల తో కలసి కుమ్మక్కు అయ్యారని ఇక్కడి నిర్మాణాలు పరిశీలిస్తేనే ఇట్టే అర్థం అవుతుందని అన్నారు.ఇటీవల నాసిరకం నిర్మాణాలపై కొన్ని పత్రికల్లో కాదనాలు రాగా డి ఇ వివరణ ఇస్తూ అక్కడ నిర్మాణాలు ఆపి, ఇసుక మార్చివేసి నాణ్యతతో నిర్మాణం చేపడుతామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలాయని వ్యగంగా అన్నారు.

స్వయానా రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం కేంద్రంలోనే నిర్మాణాలు ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి ఎలా వుంటాయో ఊహించుకోవచ్చునని, సంబదిత మంత్రి ఇప్పటికైనా స్పందించి సంబంధిత నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు.మా పరిశీలనలో తెలిన యదార్థాలను గ్రహించి అధికారులపై, కాంట్రాక్టర్ పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధముగా భవిష్యత్ లో మరెక్కడా ఇటువంటి నాసిరకం నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల వేణు,గుండా విజయ్ పాల్ రెడ్డి, దామళ్ళ కోటి తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, వాయిస్ టుడే: మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధను వహిస్తూ ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడల పోటీల ను హనుమకొండ కలెక్టరేట్ లోని లాన్ లో మరియు టీజీవో భవన్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంబించారు. నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని, స్ట్రెస్ రిలీఫ్ కావడానికి పాటల పోటీలు నిర్వహించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు, జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, సహా అధ్యక్షుడు అనురాధ, నీరజ, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీ ప్రియ, చేతన, ప్రేమలత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరుణ, పవిత్ర, జయంతి లు హాజరయ్యారు.



## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల ఎంపికను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, వాయిస్ టుడే: మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి జిల్లాలో ఎంతమంది ఎంపికయ్యారని, ఎన్ని దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయనే తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంపికకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఈ పథకానికి తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్.అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ.మాధవి, సోషల్ వర్కర్లు ఎం.శ్రీనివాసులు, జి.సునీత, ఎస్.చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి.విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల10 తేది నుండి ఇంటింటి సర్వే

**ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు అందించాలని పిలుపు**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**

పాలేరు, మార్చి 4 (వాయిస్ టుడే) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల పదో నుంచి గ్రామ గ్రామాన ఇంటింటికి సర్వేలు నిర్వహిస్తామని పార్టీ జిల్లా కమిటీ సభ్యుల షేక్ బషీరుద్దీన్ తెలిపారు. నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు అంగిరేకుల నరసయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సంక్షేమ పథకాల అమలు,అదే విదంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ సర్వే చేయనున్నట్లు తెలిపారు.ఈ సర్వేలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు అంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాలలో మండల కేంద్రాల్లో భారీ ధర్నాలు నిర్వహించనున్నట్లు,ఈ ధర్నాలను జయప్రదం చేయాలని సూచించారు.మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాసరావు మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమల్లో చేస్తున్న అన్యాయంపై ప్రజలకు వివరించి,సర్వే నిర్వహించి, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు.ఈ ఆందోళనలో పార్టీలకు అతీతాంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు అంగరేకుల నరసయ్య, నాగేశ్వరరావు, పద్మనాభల సుధాకర్, వశపంగు వీరన్న, రవి, నాగేశ్వరరావు, మట్ట సుధాకర్, బాలు,పప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్యాడ్లు పెన్ను పంపిణీ



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 4 : జడ్చర్ల / నవాబుపేట్/రాజాపూర్/ మండలంలో నీ పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గోనయో ఫౌండేషన్ తరపున ప్యాడ్స్ పెన్స్ అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ నాగ్య నాయక్. శంకర్, మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యల కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమాని లో గోనయో బృందం సభ్యులు బాల్ రాజు, రవీందర్, శ్రీధర్, ఆకాష్ ,హర్ష, సాయి, చింటూ సిద్ధు,వినయ్, వినోద్ పాఠశాలలా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బొలిశెట్టి శివయ్యకు ఘన సన్మానం

**ఘనంగా సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్**

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 5 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివన్నుమర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఇలాంటి పదవులు మరెన్నో వారి జీవితంలో అధిగమించాలని వారు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అంతేకాకుండా వారు ప్రజాసేవలో ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ కైలు నాయక్ తిరుపతి నాయక్ మాజీ ఉప సర్పంచ్మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు పున్న లావణ్య సది కూన విశ్వతేజ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మున్నూరు కాపు సంఘం నాయకులు మృతి



హుజూర్నగర్/ మఠంపల్లి: మార్చ్ 4(వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా ,మఠంపల్లి మండలం, మట్టపల్లి గ్రామానికి చెందిన , మున్నూరు కాపు అన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు బజ్జూరి వెంకట నరసయ్య పెద్ద కుమారుడు, శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు అన్నదాన సత్రం గౌరవ సలహాదారులు నారాయణస్వామి, గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల రామారావు ,పాలేటి రామారావు, తోట వెంకయ్య నాయుడు, ఆకులనాగేశ్వరరావు , రామిశెట్టి విజయ మాధవి,రామిశెట్టి అప్పారావు, వెంకటరమణ, శ్రీను, పాడి కాశయ్య, ఆకుల రాము, కోలా నాగేశ్వరరావు, ఏనుగుల వీరాంజనేయులు, రామిశెట్టి రామయ్య,సన్నీరు మురళి, కోలా ఉపేందర్, సత్రం డైరెక్టర్లు, తదితరులు సంతాపం తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ... మీ లెక్చరర్లు, తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసే సమయం, మీ జ్ఞానాన్ని,మీ మీద మీకున్న నమ్మకాన్ని పరీక్షించుకునే సమయం రానే వచ్చింది. ఇన్ని రోజుల కష్టానికి తగిన ఫలితం దక్కబోతుంది. మీ ప్రిపరేషన్ మీద నమ్మకం ఉంచండి. ఎటువంటి అధైర్యానికి లోను కాకండి. ఈ పరీక్షల్లో మీరు సాధించబోయే గెలుపు,మీరు భవిష్యత్తులో సాధించబోయే ఎన్నో విజయాలకు మొదటి మెట్టు. ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయండి. ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ పరీక్షలు రాయబోతున్న మీ అందరికీ నా శుభాకాంక్షలు.